మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# పాలమూరుతో సస్యశ్యామలం

◆పాలమూరు అంటే నాడు మైగ్రేషన్ నేడు ఇరిగేషన్

◆దూర దృష్టితో సీఎం కేసీఆర్ ప్రత్యామ్నాయం పంటలకు ప్రోత్సహం

◆రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు

◆సంకిరెడ్డి పల్లి వద్ద అయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఐటి శాఖ మంత్రి

◆పాల్గొన్న మంత్రినిరంజన్‌రెడ్డి,ఎంపీలు మన్నె శ్రీనివాస్‌రెడ్డి,పీ.రాములు, ఎమ్మెల్యే ఆల



సంకిరెడ్డిపల్లిలో ప్రియునిక్ ఆయిల్ ఫ్యాక్టరీకి మంత్రి సింగిరెడ్డి నిరంజన్,ఆల వెంకటేశ్వరరెడ్డితో కలిసి శంకుస్థాపన చేసిన ఐటి శాఖ మంత్రి కేటీఆర్



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్29, ప్రభాతవార్త:** పాలమూరు రంగారెడ్డితో ఉమ్మడి జిల్లా సస్యశ్యామలం అవుతుందని, భవిష్యత్ లో పాలమూరు రైతులు అద్భుతాలు సృష్టిస్తారని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. శుక్రవారం రాష్ట్ర మంత్రి వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా వనపర్తి జిల్లా సంకిరెడ్డి పల్లి గ్రామంలో ప్రియునిక్ అయిల్ ఫ్యాక్టరీకి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్,దేవరకద్ర శాసన సభ్యులు ఆల వెంకటేశ్వర రెడ్డి తో కలిసి శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఐటీశాఖ మంత్రి మాట్లాడుతూ ఒకప్పుడు కృష్ణానది పాలమూరు గుండా ప్రవహిస్తూ పాలమూరుకు మాత్రము తాగడానికి నీరు ఉండేది కాదని అలాంటిది తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక కృష్ణ మనీలను ఒడిసి పట్టుకొని మహబూబ్‌నగర్ జిల్లాను సస్యశ్యామలం చేసుకోవడం జరిగిందన్నారు. వరి ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచామని దాదాపు మూడున్నర కోట్ల ధాన్యాన్ని ఎఫ్సీకి ఇవ్వడం జరిగిందన్నారు. రైతులకు పక్షపాతి అయిన రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు పంట పెట్టుబడిగా సంవత్సరానికి 75 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమచేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఏమైనా జరిగితే 5 లక్షల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు ఇవ్వడానికి రైతు భీమా ఇవ్వడం జరుగుతుంది. 24 గంటల విద్యుత్తు, మద్దతు ధరపై పంట కొనుగోలు చేయడం వల్ల మాత్రమే ఇంత అభివృద్ధి సాధ్యమైంది అన్నారు. వేసవి కాలం సాగులో కొంత నూకలు అయితది అరి పారాబాయిల్డ్ రైస్ కేంద్ర ప్రభుత్వానికి అందిస్తే పారాబాయిల్డ్ రైస్ కొనము అని ఇబ్బందులు పెట్టింది. దేశంలో పప్పు ధాన్యాలు వంటనూనె కొరత ఎంతో ఉందన్నారు. దేశానికి 75 శాతం పప్పు ధాన్యాలు, వంట నూనెలు బయటి దేశాల నుండి దిగుమతి చేసుకోవడం జరుగుతుందని, దీనిని గమనించిన రాష్ట్ర అవకాశాలు ఉన్నాయని గుర్తించి ప్రత్యామ్నయ పంటల వైపు రైతులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి స్వయంగా తాను పామాయిల్ సాగు చేసి ఇతర రైతులకు ఆదర్శంగా నిలిచారు అని కొనియాడారు. ఒకప్పుడు 30 వేల ఎకరాల్లో ఉన్న పామాయిల్ సాగును రాష్ట్రంలో 20 లక్షలకు పై చిలుకు సాగు దిశగా దూసుకుపోతోంది అన్నారు. ఎంతో ముందుచూపు ఉన్న రాష్ట్ర ముందుచూపు ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి పామాయిల్ పంటను ఎవరు కొంటారు అనే సంశయం లేకుండా ముందుగానే అయిల్ కంపెనీలతో మాట్లాడి రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో 34 పామాయిల్ ఫ్యాక్టరీలు నెలకొల్పే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పామాయిల్ సాగు 4 సంవత్సరాల్లో పంట చేతికి వస్తుందని, ఆ లోపు రైతు నష్టపోకుండా ఎకరానికి 50918 రూపాయలు సంవత్సరానికి రైతుకు రాయితిగా అందించడం జరుగుతుంది. దీనికొరకు రూ. 2500 కోట్ల నిధులు కేటాయించడం జరిగింది. ఈ నాలుగు సంవత్సరాలు పంట చేతికి వచ్చే వరకు ఎద్దైన అంతర పంట వేసుకోవచ్చని అన్నారు .4 సంవత్సరాల తర్వాత సంవత్సరానికి 12000 రూపాయల ఆదాయం 35 సంవత్సరాల పాటు పెన్షన్ వచ్చినట్లు వస్తుందని తెలియజేశారు. వ్యవసాయ శాఖ మంత్రి మీ జిల్లా వాసి అయినందున వ్యవసాయ రంగానికి సంబంధించి అన్ని రకాల సహకారం అందుతుందని అన్నారు. దాదాపు 500 కోట్లతో ఇక్కడ ఆయిల్ ఫ్యాక్టరీ పెట్టడం వల్ల ఇక్కడి 300 మంది యువతకు ఉపాధి అవకాశాలు దొరుకుతుందని అన్నారు .నైపుణ్య శిక్షణ అవసరం అయితే ప్రభుత్వం ద్వారానే అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఫ్యాక్టరీలో నెలకొల్పడంలో స్థానిక ప్రజాప్రతినిధులు సహకరించాలని, ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయాన్ని బలోపేతం చేసే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. దేశంలో ప్రజలకు అవసరమైన మేరకు పప్పుధాన్యాలు వెంటనే గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం పంటల మార్పిడికి శ్రీకారం చుట్టిందన్నారు. దేశానికి 22 మిలియన్ టన్నుల వంటనూనె అవసరం కాగా కేవలం 15 మిలియన్ టన్నుల ఉత్పత్తి మాత్రమే దేశంలో జరుగుతుందన్నారు. మటన్ ఉందని లక్షలాది రూపాయలు ఇతర దేశాలకు విచ్చేస్తున్నాం అన్నారు. తెలంగాణ రాష్ట్ర పామాయిల్ సాగుకు అనకూలమని గుర్తించి రైతులకు పామాయిల్ సాగు దిశగా ప్రోత్సహిస్తుందన్నారు. రైతులకు కేవలం పంట వేసుకో అని చెప్పడమే కాకుండా పంటను కొనే విధంగా ముందుగానే ఫ్యాక్టరీల తో మాట్లాడుకుని ఫ్యాక్టరీలు సైతం బై బ్యాక్ గ్యారంటీ ఇస్తున్న ఏకైక పంట పామాయిల్ పంట అని నొక్కి చెప్పారు. పామాయిల్ పెంటకు కోతుల బెడద, పందుల బెడద, చీడ పురుగుల బెడద, దొంగల బెడత సైతం ఉండదని తెలియజేశారు. రాష్ట్రంలో ఒకప్పుడు 39 వేల ఎకరాల సాగు ఉంటే ఇప్పుడు లక్ష ఇరవై మూడు వేల ఎకరాలు సాగు చేస్తున్నామని తెలిపారు. ఒక ఆయిల్ పం ఫ్యాక్టరీ ఎర్రపల్లి దగ్గర మరొకటి వనపర్తి జిల్లా దేవరకద్ర నియోజవర్గంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో పంట దిగుబడి వచ్చేలోపు ఫ్యాక్టరీ త్వరగా పూర్తి చేసేందుకు ముందుగానే మాట్లాడి ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. ఫ్యాక్టరీకి సరిపడేంత ముడిసరుకు పంటన అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన దేవరకద్ర శాసన సభ్యులు ఆల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పాలమూరు జిల్లా సస్య శ్యామలంగా మారుతుందని సంతోషం వ్యక్తం చేశారు. ఇటీవలే 35 వేల కోట్లతో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందని దీనితో రాబోయే అన్ని రంగాల్లో మొదటిస్థానంలో ఉంటుందన్నారు. పామాయిల్ తోటలు జిల్లాలో విస్తృతంగా సాగు చేయడం జరుగుతుందని, పంట దిగుబడి వచ్చేలోపు అయిల్ తీసే విధంగా నేడు ఆయిల్ ఫ్యాక్టరీకి భూమి పూజ చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యులు మన్నె శ్రీనివాస్ రెడ్డి జిల్లా జడ్పీ చైర్మన్ ఆర్ లోక్నాథ్ రెడ్డి గిడ్డంగుల శాఖ చైర్మన్ రజిని, గిరిజన కార్పోరేషన్ చైర్మన్, వాల్యా నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి ఎంపిపిలు, జడ్పిటీసీ లు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న మంత్రి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

# మోడీకి తెలంగాణ అంటే అక్కసు

● పాలమూరు ప్రాజెక్టు జాతీయ హోదా ఏమైంది? ● కృష్ణా జలాలను ఎందుకు పంపిణీ చేయడం లేదు..

● అందుకే ప్రతిసారి తెలంగాణ పుట్టుకపైనే విమర్శలు ● ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటేనే ఈ గడ్డపై కాలు మోపాలి

● రాష్ట్ర పర్యాటక, అబ్కారి శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్



29ఎంబిఎన్ఆర్ 52: చెక్ డ్యాములకు శంకుస్థాపన చేస్తున్న శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** గతంలో మహబూబ్‌నగర్ పర్యటన సందర్భంగా బహిరంగ సమావేశంలో మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తామని హామీ ఇచ్చిన ప్రధాని నరెంద్ర మోడీ ముందు ఆ హామీని నెరవేర్చి ఈ గడ్డపై కాలు పెట్టాలని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలంలోని 11 గ్రామాల పరిధిలో రూ. 28 కోట్లతో చేపట్టిన చెక్ డ్యాంలు, రోడ్లు, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులు, గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలు తదితర 41 పనులకు మంత్రి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా హన్వాడ మండలం మునిమోక్షం గ్రామంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాని మోడీకి మొదటి నుండి తెలంగాణ అంటే అక్కసు అని అందుకే సందర్భంగా వచ్చిన ప్రతి సారి ఈ రాష్ట్రంపై ఆయన తన తీరును బయట పెడుతున్నారని తెలిపారు. మూడుసార్లు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదాపై ప్రధాని హామీ ఇచ్చారని దివంగత సుష్మా స్వరాజ్ సహా అమిత్‌షా కూడా ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తామని హామీ ఇచ్చారని మంత్రి గుర్తు చేశారు. జాతీయ హోదా అంశాన్నే పక్కకు పెట్టామని ఇకపై ఏ ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వబోమని చెప్పిన కేంద్రం మనకు ఎగువన ఉన్న అప్పర్ భద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇచ్చారని పాలమూరుకు మాత్రం అన్యాయం చేశారని తెలిపారు. తెలంగాణ పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వైఖరికి ఇది నిదర్శనం అన్నారు. తెలంగాణ పుట్టుకపైనే విమర్శలు చేసిన ప్రధాని తమ ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తారని ఎలా ఆశిస్తామని మంత్రి అన్నారు చీకట్లో తెలంగాణ ఏర్పాటు చేశారని, తల్లిని చంపి బిడ్డకు జన్మనిచ్చారని ఇలా అనేక విధాలుగా మోడీ ఈ ప్రాంతంపై అక్కసును వెళ్లగక్కుతూనే ఉన్నారని, ఇటీవలే పార్లమెంట్‌లోనే తెలంగాణ పుట్టుకపై మోడీ మరోసారి విమర్శలు చేశారని మంత్రి గుర్తు చేశారు. కొత్తగా ఏర్పాటైన రాష్ట్రం అయినా తెలంగాణ దేశం తలెత్తుకునేలా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంటే సహకరించాల్సిన ప్రధాని ఇలా విద్వేషం రగిల్చేలా మాట్లాడడం ఎంతవరకు సబబని ఆయన ప్రశ్నించారు. ఈ గడ్డపై కాలు పెట్టే ముందు ప్రధానమంత్రి పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వడమే కాకుండా అసెంబ్లీలో తీర్మాణం చేసిన బిసి, ఎస్సీ తదితర బిల్లులకు ఆమోదం తెలపాలని మంత్రి డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి పెండింగ్‌లో ఉన్న కృష్ణా జలాల పంపిణీ కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు.

## బీఆర్ఎస్‌కు మాజీ మంత్రి గుడ్‌బై

● అధిష్ఠానానికి రాజీనామా లేఖ ● మోడీ సమక్షంలో బీజేపీలో చేరిక



రాజీనామా పత్రాన్ని చూపిస్తున్న మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్

**కల్వకుర్తి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్ బీఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పారు. ఈ మేరకు కల్వకుర్తిలోని తన స్వగృహంలో మీడియాతో మాట్లాడారు. ఆయన గత కొంత కాలంగా వచ్చే ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు కాకుండా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి లేదా బీసీ నేతలల్లో ఒకరికి టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వచ్చారు. కేసీఆర్ జైపాల్‌యాదవ్‌కు టికెట్ ఇవ్వడంతో నేడు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. రాజీనామా ప్రతాన్ని అధిష్ఠానానికి పంపుతున్నట్లు తెలిపారు. భూత్పుర్‌లో నిర్వహించే మోడీ సమావేశంలో బీజేపీ పార్టీలో చేరుతున్నట్లు వెల్లడించారు.

## కార్పొరేషన్ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**బాలానగర్, సెప్టెంబరు29 ప్రభాతవార్త:** బాలానగర్ మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన సింగపోగు శివ ఎస్సీ కార్పోరేషన్ నిధుల కింద మంజూరు అయిన రూ. 8 లక్షల టాట ఎస్ ట్రాలీ వాహనాన్ని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో బాలానగర్ వైస్ ఎంపిపి వెంకటాచారి, బాలానగర్ మండల పార్టీ ప్రెసిడెంట్ పుల్లమరాజు శ్రీనివాస్‌రావు, బాలానగర్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా గిరిజన నాయకులు జర్పుల లక్ష్మణ్ నాయక్, మండల పార్టీ సీనియర్ నాయకులు నేనావత్ జగన్‌నాయక్, బాలానగర్ మండల యువత అధ్యక్షులు సుప్రప్రకాష్, బాలానగర్ మండల పార్టీ కార్మిక విభాగ అధ్యక్షులు గుడిసెల యాదయ్య, రాములు, తిరుమలగిరి యూత్ వింగ్ అధ్యక్షులు సింగపోగు శ్రీశైలం, బాలానగర్ మండల యూత్ వింగ్ నాయకులు జగన్, మహేష్, సింగపోగు నర్సింలు, సింగపోగు పోచయ్య, సింగపోగు శ్రీను, సింగపోగు శివప్రసాద్ పాల్గొన్నారు.

## భిక్షాటన చేస్తూ అంగన్‌వాడీల నిరసన



**కల్వకుర్తి, సెప్టెంబర్29 ప్రభాతవార్త:** అంగన్‌వాడీలను క్రమబద్ధీకరించాలని కోరు తూ గత 19 రోజులుగా అంగన్‌వాడీలు నిరవధిక సమ్మె చేపడుతున్నారు. శుక్ర వారం తహసిల్దార్ కార్యాలయ ముందు ఆవరణలో సమ్మె చేపట్టిన అంగన్‌వాడీలు పట్టణంలో భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరుతూ రూ.26వేల వేతనం, సుప్రీంకోర్టు నిర్ణయించినటువంటి గ్రాట్యువీటి అందించాలన్నారు. ఇతర అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తా..

-కాంగ్రెస్ పార్టీలో చేరుతా... -కాంగ్రెస్ అధిష్టానం పిలుపు కోసం ఎదురు చూపు



ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** ఉమ్మడి పాలమూరుకు చెందిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పార్టీ మారుతున్నారనే ప్రచారం రాజకీయ వర్గాల్లో చర్చానీయాంశంగా మారింది. కొన్ని రోజులుగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పార్టీ మార్పుపై వస్తున్న ఊహాగా నాలకు ఎట్టకేలకు చెక్ పడింది. శుక్రవారం కసిరెడ్డి నారాయణరెడ్డి తన నివాసంలో నియోజకవర్గంలోని తన ముఖ్య వర్గీయులు, కార్యకర్తలతో భేటి అయ్యారు. భవిష్యత్తు రాజకీయాలు, పార్టీ మార్పుపై వారితో సమాలోచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కల్వకుర్తి అభివృద్ధే తన అభిమతమని, అందుకే తాను రాజకీయాల్లోకి వచ్చానని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లో వర్గ విభేదాలతో అసలైన లబ్ధిదారులకు పథకాలు అందకుండా పోతున్నాయని, అది తనను ఎంతగానో కలిచివేసిందన్నారు. నియోజకవర్గంలో 80 శాతం ప్రజల అభిష్టం మేరకు తాను ఎమ్మెల్యే బరిలో నిలబడాలని నిర్ణయం తీసుకున్నానని, కార్యకర్తల అభిప్రాయం, ప్రజా సంక్షేమం కోసమే పార్టీ మారుతున్నట్లు తెలిపారు. గతంలో ఈ దఫా ఎన్నికల్లో అసెంబ్లీ సీటు కేటాయిస్తానని హామీ ఇచ్చి, ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కల్వకుర్తి అసెంబ్లీ సీటు సిట్టింగ్ ఎమ్మెల్యేకు కేటాయించడంతో తీవ్ర అసంతృప్తికి గురయ్యాయని, రెండు దఫాలుగా సీటు ఆశించి భంగపడినట్లు తెలిపారు. పార్టీ మారే విషయంలో బీఆర్ఎస్ మంత్రి కేటీఆర్‌తో చర్చించిన వర్గీయుల ఒత్తిడి మేరకే పార్టీ మారుతున్నానని స్పష్టంగా తెలిపినట్లు తెలిపారు. బుధవారం కూడా మంత్రి కసిరెడ్డితో చర్చలు జరిపారని, పార్టీలో విలువలు లేని చోటు ఉండి తన వర్గీయులకు, కార్యకర్తలకు అన్యాయం చేయలేనని తేల్చి చెప్పానని తెలిపారు. తనతో పాటు తన వర్గానికి చెందిన నాయులకు పార్టీలో ప్రాధాన్యం దక్కకపోవడం, ఈ సారి సైతం జైపాల్‌కే అధిష్టానం మద్దతు తెలుపడంతో ఇన్నాళ్లుగా వేచి చూసిన ఫలితం లేకపోవడంతో పార్టీ మారడానికి తుది నిర్ణయానికి వచ్చానని ఆయన పేర్కొన్నారు. నాలుగున్నర ఏళ్ల పదవి కాలం ఉన్న ఎమ్మెల్సీ పదవికి సైతం రాజీనామా చేస్తున్నానని, నా వర్గీయుల, కార్యకర్తల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పార్టీ మారుతున్నానని, కాంగ్రెస్ అధిష్టానం పిలుపు కోసం ఎదురు చూస్తున్నానని, త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు స్పష్టం చేశారు. సమావేశంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎమ్మెల్సీ ముఖ్య వర్గీయులు, కార్యకర్తలు, ఎమ్మెల్సీ అభిమానులు పాల్గొన్నారు.

# కర్ణాటకలో ఇచ్చిన గ్యారంటీలకే దిక్కు లేదు

-తెలంగాణలో ఇచ్చిన గ్యారెంటీలను ఏం అమలు చేస్తారు

-నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రం లో ఇచ్చిన గ్యారంటీలకే దిక్కు లేదు కానీ ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను ఎవ్వరు నమ్మరని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. గతంలో ఇల్లు ఉండి జీవనోపాధి లేక వలసలు వెళ్లా వారమని, నేడు అలాంటి పరిస్థితిని జయించి మన జిల్లాలకు వలసలు వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పదేళ్ల ప్రజా ప్రస్థానంలో మర్రన్న పాదయాత్రలో భాగంగా తిమ్మాజిపేట మండలంలో గుమ్మ కొండ, అప్పా జిపల్లి, బావాజీపల్లి, కొడుపర్తి, రాంరెడ్డిపల్లి, వెంకాయపల్లి, పోతిరెడ్డి పల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పదేళ్ల ప్రజా ప్రస్థాన పాద యాత్ర నిర్వహించారు. 2014లో తెలంగాణ రాష్ట్ర కల సాకరమైన తర్వాతకేసీఆర్ సీఎం అయిన తర్వాత చేపట్టిన అభివృద్ధి కార్యక్రమా లను చూస్తే వింటే భాగవతం అంతా... చూస్తే రామాయణమంత వుంటదన్నారు. నేడు వ్యవసాయాన్ని పండగ చేశామని, రైతులకు పెట్టుబడి సాయం రైతు బంధు అందిస్తున్నామన్నారు. రైతులు చనిపోతే కారణం లేకుండా గుంట భూమి ఉన్న అక్షరాల రూ.5లక్షల రైతు భీమా అందజేస్తున్నాం. రైతులు వ్యవసాయం చేసుకోవడానికి 24 గంటల నాణ్యమైన కరెంట్, సాగు నీళ్ల, సరైన సమయంలో విత్తనాలు, ఎరువులు అందిస్తున్నామన్నారు. రైతులు పండించిన పంటను వరి కళ్లలో దగ్గరికే వెళ్లి కొనగోలు చేస్తున్నామన్నారు. ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందిస్తున్నామన్నారు. ఒక ఆడబిడ్డ పెళ్లి చేస్తే కళ్యా ణలక్ష్మి ద్వారా రూ.1లక్షలు అందిస్తున్నామని, వృద్దులకు 2016, విక లాంగులకు రూ.4016లు అందిస్తున్నామన్నారు. నాగర్‌కర్నూల్ నియో జకవర్గంలో కేఎల్ఐ ద్వారా దాదాపు 80శాతం సాగునీరు అందిస్తున్నామన్నారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా మిగిలిన 20 శాతం సాగునీరు అందిస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి గెలిపిస్తే జిల్లాకు ఇంజనీరింగ్ కళాశాల తీసుకొస్తానన్నారు. రాంరెడ్డిపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేపట్టి స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ విగ్రహాలను ఆవిష్కరించినట్లు తెలిపారు. పాదయాత్రకు మహిళలు బోనాలతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి యాదవ సోదరులు తమ సంప్రదాయ ప్రకారం గొర్రెపిల్ల, గొంగడి అందించి సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైకాని శ్రీనివాస యాదవ్, డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



గొర్రెపిల్ల, గొంగడితో ఎమ్మెల్యేను సన్మానిస్తున్న యాదవ సోదరులు

## క్రీడలతో మానసిక ఉల్లాసం



పీఈటి అబ్దుల్లాను సన్మానిస్తున్న డీఈఓ గోవిందరాజులు

**లింగాల, సెప్టెంబరు29 ప్రభాతవార్త:** క్రీడలతో క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం పెంపొందుతాయని జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) గోవిందరాజులు అన్నారు. శుక్రవారం లింగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో 67వ ఎస్‌జిఎఫ్ జిల్లా స్థాయి కబడ్డి టోర్నమెంట్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) గోవిందరాజులు మాట్లాడుతూ జిల్లాలోనిఅచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ నాలుగు డివిజన్‌లలోని అండర్ 14,17 బాల బాలికలు ఈ క్రీడల్లో పాల్గొన్నారన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలో ప్రతిభ చాటాలన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవాటు పడుతుందన్నారు. అనంతరం పీఈటి అబ్దుల్లాను శాలువాతో ఘనంగా సన్మానించారు. మండల విద్యా శాఖాధి. కారి చంద్రుడు, ప్రధానోపాధ్యాయులు శేఖర్, ఎస్‌జిఎఫ్ జిల్లాకార్యదర్శి పాండు, శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, బిఆర్ఎస్ జిల్లా నాయ కులు కెటితిరుపతయ్య, ఆయా డివిజన్ల పీడీలు, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సభ ఏర్పాట్లు పరిశీలించిన మల్టీజోన్ ఐజీపీ



**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్29, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం అమిస్తాపూర్‌లో అక్టోబర్1న జరగనున్న ప్రధాని నరేంద్ర మోడీ సభకు సంబంధించిన ఏర్పాట్లను మల్టీజోన్ -2 ఐజీపీ షాన్వాజ్ ఖాశీం పరిశీలించారు. శుక్రవారం అమిస్తాపూర్‌లో సభాస్థలాన్ని , హెలీప్యాడ్ స్థలా న్ని, సభా వేదికను పరిశీలించారు. వాహనాల పార్కింగ్, వీఐపీ పార్కింగ్, సభా వేదిక స్థలాన్ని పరిశీలించి సంబంధిత అధికారుల నుంచి పూర్తి వివరాలు సేకరించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం డీఐజీ కార్యా లయాన్ని సందర్శించారు. ఆయనవెంటన జోగుళాంబ జోన్ డీఐజీ ఎల్ఎస్ చౌహాన్, కలెక్టర్ రవినాయక్, ఎస్పీ నరసింహ ఏఎస్పీ రాములు, డీఎస్పీ మహేశ్ ఉన్నారు.



## అధిష్టానం నిర్ణయం కోసం వేచి చూస్తా

- లేని పక్షంలో కార్యచరణ ప్రకటిస్తా...
- కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



పార్టీ నాయకులు, ఫౌండేషన్ సభ్యులతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**వెల్దండ, సెప్టెంబర్29 ప్రభాతవార్త:** కల్వకుర్తి అసెంబ్లీ బరిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి నిలువాల్సిందేనని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. వెల్దండ మండల కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొని మాట్లాడుతూ కల్వకుర్తి అభివృద్ధి సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డితోనే సాధ్యమని, బరిలో నిలువాల్సిందేనని కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ అధిష్టానం నిర్ణయం కోసం వేచి చూస్తానని, లేని పక్షంలో కార్యకర్తల అభిప్రాయం మేరకు కార్యచరణ ప్రకటిస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి



తహసీల్దార్ రవికుమార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, సెప్టెంబర్29 ప్రభాతవార్త:** ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ రవికుమార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల మండల అధ్యక్షురాలు మంగమ్మ, స్వప్నలు మాట్లాడుతూ ఆశాలకు రూ.18వేల పారితోషికం పెంచి ఫిక్స్‌డ్ వేతనం అందించాలని, ఆశాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, పనిభారం, జాబ్ చార్ట్‌ను విడుదల చేయడంతో పాటు ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందించిన వారిలో బాలమణి, యాదమ్మ, పద్మ, అనిత, సంతోష, జయమ్మ, వసంత, భారతి తదితరులు ఉన్నారు.

## అంగన్‌వాడీల నిరసన



**వెల్దండ, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మెను ఒంటి కాలుతో అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం నెలకు రూ.26వేలు, పదవి విరమణ సదుపాయాలు, ప్రమాద భీమా సౌకర్యం రూ.5లక్షలకు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు స్వప్న, విజయలక్ష్మి, అలివేలు, బాలమ్మ, పద్మ, లక్ష్మి, వరూధినితో పాటు తదితరులు ఉన్నారు.

## ఇంటి నిర్మాణానికి సుంకిరెడ్డి చేయూత



సత్యమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

**వెల్దండ, సెప్టెంబర్29 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన నిరుపేద గండికోట సత్యమ్మకు ఉండటానికి ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నది. పరిస్థితిని గమనించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మానవత ధృక్పథంతో సత్యమ్మ ఇంటి నిర్మాణానికి తన వంతు సహాకారం అందించేందుకు భరోసా కల్పించి మాట ప్రకారం సత్యమ్మ ఇంటి నిర్మాణానికి కార్యకర్తలు, గ్రామస్తుల సమక్షంలో శుక్రవారం భూమి పూజ చేసి ఇంటి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు బాల్‌రాం, కొండలుయాదవ్, చంద్రశేఖర్, గొడుగు మల్లయ్య, రమేష్‌గౌడ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## భక్తులకు ఆహార ప్యాకెట్లు, మంచినీళ్లు అందజేత



వినాయక నిమజ్జనంలో పాల్గొన్న వారికి ఆహార ప్యాకెట్లు అందజేస్తున్న దృశ్యం

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 29 ప్రభాత వార్త:** నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున గణపతుల ఊరేగింపు కొనసాగింది. బికెఆర్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ పార్టీ మక్తల్ నియోజకవర్గ నాయకులు గవినోల్ల బాలకృష్ణారెడ్డి, స్థానిక విశ్వహిందూ పరిషత్ వారు ఏర్పాటు చేసిన స్వాగత వేదిక దగ్గర వారు గణపతి నిమజ్జన వేడుకలో పాల్గొన్న భక్తులకు ఆహార పొట్లాలు, వాటర్ బాటిళ్లను పెద్ద ఎత్తున్న పంపిణీ చేశారు. ఇలాంటి గొప్ప సేవా కార్యక్రమాన్ని స్థానికులు ప్రశంసించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డి, గోపాల్‌రెడ్డి, రవికుమార్ యాదవ్, పారేవుల విష్ణు, నిర్వాహకులు, విశ్వహిందూ పరిషత్ భజరంగ్‌దళ్ నాయకులు, నిర్వా హకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరికలు

**బాలానగర్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల గ్రామ బిజెపి బూత్ అధ్యక్షుడు జె. శంకర్‌యాదవ్, గ్రామ బిజెవైఎం అధ్యక్షుడు పిజి లింగం యాదవ్, నర్సింలు యాదవ్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీలోకి నిరంతరాయంగా వలసల పరంపర కొనసాగుతున్నదని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. గత ప్రభుత్వాలు మాటలు తప్ప పని చేయలేదని రాష్ట్రంలో అన్ని విధాలుగా బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి చేస్తుందన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బాలానగర్ మండల నాయకులు పాల్గొన్నారు.



## అర్హులందరికి గృహలక్ష్మి ఇళ్లు మంజూరు చేయాలి



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**నారాయణపేట ప్రతినిధి,సెప్టెంబరు29 ప్రభాతవార్త:** మక్తల్ మండలం దాసర్‌దొడ్డి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పేరుమీద మూడు లక్షల రూపాయలతో ఇళ్ల నిర్మాణాలను మంజూరు చేస్తున్నట్లు దరఖాస్తులను స్వీరించిందని, దరఖాస్తుదారులను అధికారులు పారదర్శకంగా సర్వే నిర్వహించకుండా తూతూ మంత్రంగా సర్వే చేసి అర్హులను ఎంపిక చేయకుండానే ఇళ్ల కేటాయింపులు చేశారని దాసర్‌దొడ్డి గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ మక్తల్ ఎంపిడిఓ కార్యాయం ముందు నిరసన తెలిపి ఎంపిడిఓ సద్గుణకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అచలపక్ష నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం మూడు లక్షల రూపాయలతో గృహలక్ష్మి పేరు మీద ఇళ్ల మంజూరుకు అనేకమంది గ్రామ నిరుపేద ప్రజలు అర్హులు దరఖాస్తులు చేసుకున్నారని కాని అధికారులు, పంచాయతీ కార్యదర్శి ఇష్టానుసారంగా సర్వేలు చేశారని ఫలితంగా దరఖాస్తులు చేసుకున్న వారికి కాకుండా తాటాకుల గుడిసెలు ఉన్నవారు స్థలం నుండి బునాదులు వేసుకున్న వారు అసలే ఇల్లులేని వారు ఉండగా ఇష్టానుసారంగా గ్రామసభలో లేదా బహిరంగంగా ఎంపిక చేయకుండా రహస్యంగా ఎంపిక చేయడం అన్యాయమైన విషయమని ప్రజలు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మంజూరు చేసిన గృహలక్ష్మి ఇంటి నిర్మాణ ఎంపికను పారదర్శంగా గ్రామసభల ద్వారా చేపట్టాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామప్రజలు అచలపక్ష నాయకులు నరసింహులు కొండన్న, గోవిందరాజు,రాఘవేంద్రప్ప,లక్ష్మణ్, లక్ష్మినారాయణ, సురేష్, అంజప్ప,హనుమంతు,బాలరాజులతోపాటుగ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి మా మద్దతు..

### మూడు తండాల ఏకగ్రీవ తీర్మాణం



టిఆర్ఎస్‌కు మద్దతుగా తీర్మాణం చేస్తున్న తండాలు

**మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం ఎర్రగట్టు తండా, బుడమకొండ తండా, డాక్యా నాయక్ తండావాసులు మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్‌కు జై కొట్టారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరపున మహబూబ్‌నగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న మంత్రి డా. వి శ్రీనివాస్‌గౌడ్‌కు మూడు తండాల నుంచి అందరు మద్దతు ఇస్తున్నట్లు ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. ఈ మేరకు శుక్రవారం నాడు వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు తండాకు వచ్చిన మంత్రిని సర్పంచ్ అచ్చానాయక్ ఆధ్వర్యంలో కలిసి తమ అభిప్రాయం తెలియజేశారు. తాము మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు ఏకగ్రీవంగా మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. గత పదేళ్లుగా ఎంతో అభివృద్ధి చేసిన మంత్రికి తాము అండగా నిలబెడతామన్నారు. మూడు తండాల వాసులు ఒక్కటే మాటపై నిలిచి తనకు ఏకగ్రీవంగా మద్దతు తెలిపినందుకు మంత్రి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా అభిమానమే ఊపిరిగా మరింత ఉత్సాహంతో పని చేస్తానని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. గ్రామస్తులు రవిందర్‌నాయక్, ముడావత్ రాజునాయక్, పాత్లావత్ హనుమంతునాయక్, మారోని భాయ్, పాత్లావత్ రాజు, పాత్లావత్ భాగా భాయ్, పాత్లావత్ తార్యనాయక్, ముడావత్ మన్యనాయక్, బన్నావత్ సంజునాయక్, పాత్లావత్ చందు నాయక్ పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్, డివైడర్ జంక్షన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర 29 ప్రభాతవార్త:** తిమ్మాజిపేట మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ ప్రత్యేక నిధుల నుంచి రూ.5కోట్లు మంజూరు చేయించి సెంట్రల్ లైటింగ్, డివైడర్ జంక్షన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించి నాణ్యతగా చేపట్టాలన్నారు. పట్టణ సుందరీకరణ కొరకు మరో రూ.5కోట్ల నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బైకాని శ్రీనివాస్‌యాదవ్, పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఫార్మసిస్టు తులసీకి ఘన వీడ్కోలు



ఫార్మసిస్ట్ తులసీని సన్మానిస్తున్న ఆసుపత్రి వైద్య బృందం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రిలో 2018 నుంచి నేటి వరకు కాంట్రాక్ట్ పద్ధతిన ఫార్మసిస్టుగా సేవలందించిన తులసీకి ప్రభుత్వం రెగ్యులరైజ్ చేస్తూ మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వాసుపత్రికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిఆవరణలో ఫార్మసిస్టు తులసీకి నాగర్‌కర్నూల్ డీసీహెచ్ఎస్ డాక్టర్ రమేష్‌చంద్ర, ఆసుపత్రి సూపరింటెండెంట్ శివరాం, వైద్యులు స్వర్ణలత,యశోధభాయి, అన్నపూర్ణ, సందీప్, సింధు, విష్ణు ప్రియలతో పాటు సిబ్బంది, నర్సులు వీడ్కోలు నిర్వహించి శాలువాలతో సన్మానించి చిరు కానుకను అందించారు. కొవిడ్‌కాలంలో ఆమె చేసినసేవలను వారుకొనియాడారు. కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ ప్రభావతి, హెడ్ నర్సులు, నర్సులు, పారామెడికల్,డాబ్‌సిబ్బందితోపాటు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## లంబోదరుని నిమజ్జన వేడుకల్లో యువత



**మక్తల్,సెప్టెంబరు29 ప్రభాతవార్త:** మండల పరిధిలోని దాసర్‌దొడ్డి గ్రామంలో ఘనంగా గణపతి వేడుకలను నిర్వహించారు. గ్రామంలో ఉన్న పలు గణపతులను వెంకటేశ్వరస్వామి దేవాలయం నుండి పెద్ద ఎత్తున ఊరేగింపుగా నిర్వహించి డిజె చప్పుళ్లతో ఊరేగింపులతో వివిధ పాటలతో యువత కేరింతల మధ్య అందరితో నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భక్తి పారవశ్యంలో లాల్‌కోట

**చిన్నచింతకుంట,సెప్టెంబరు29 ప్రభాతవార్త:** మండలంలోని లాల్‌కోట గ్రామంలో శ్రీఆంజనేయ, ఈశ్వర, వెంకటేశ్వర దేవతామూర్తుల ఉత్సవాలు అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో జరుగుతున్నాయి. శుక్రవారం శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో అఖండ భజనలతో గ్రామమంతా భక్తి పారవశ్యంతో నిండిపోయింది. ఈ ఉత్సవాలకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలిరావడంతో దేవతామూర్తుల ఆలయాలు కిక్కిరిసిపోయాయి. తెల్లవారుజామున శ్రీ ఆంజనేయస్వామి రథోత్సవం అత్యంత వైభవంగా కొనసాగనుంది. శివాలయంలో నందికోళ్ల సేవ, అగ్నిగుండంలో నడిచేందుకు భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టారు. శ్రీ వాల్మీకి సేవాసంఘం ఆధ్వర్యంలోభక్తులకు మూడు రోజులపాటు ఉచిత అన్నదానం నిర్వహించారు.

## అభివృద్ధికి ఆకర్షితులయ్యే చేరికలు

### -నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్29 ప్రభాతవార్త:** బిజినపల్లి మండలం పాలెం గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ కార్యకర్తలు శుక్రవారం ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి బీఆర్ఎస్‌పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ పార్టీ అవలంభిస్తున్న ధోరణి నచ్చకనే బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. రైతుల సంక్షేమం పట్టని బీజేపీ పార్టీలో మేము ఉండమని ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న సంక్షేమానికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామన్నారు. పార్టీలో చేరిన వారు పి.అచలేష్‌గౌడ్, విష్ణువర్ధన్, రఘునాథ్, అబ్దుల్ ఖాదర్, గణేష్, క్రితిక్,ఖుద్దుస్, సాయికిరణ్, సమీర్, రాజశేఖర్, శివ, శేఖర్,నరేష్, సాయి,చింటు,శేఖర్, విష్ణు, భాస్కర్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బైకాని శ్రీనివాస్‌యాదవ్, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

## భూత్పూర్‌లో ముస్తాబైన మోడీ బహిరంగ సభ

- బహిరంగ సభకు భారీగా ఏర్పాట్లు
- వారం రోజులుగా సభాప్రాంగణానికి వీవీఐపీల తాకిడి



ప్రధాని మోడీ ప్రసంగించే సభాప్రాంగణం

**భూత్పూర్, సెప్టెంబర్29,ప్రభాతవార్త:** పాలమూరు ప్రజాగర్జన పేరిట దేశ ప్రధాని నరేంద్రమోడీ ఈ ఆదివారం పాలమూరు జిల్లా భూత్పూర్‌కు వస్తున్నారు.ప్రధాని రాక సంరధ్భంగా భూత్పూర్–అమిస్తాపూర్‌ల మధ్య ఉన్న జిల్లా రోడ్డుకు ఆనుకున్న వందల ఎకరాల స్థలంలో మోడీ బహిరంగసభ ఏర్పాట్లు చేస్తున్నారు.దాదాపుగా 12భారీ షెడ్లు,8మినీ షెడ్లు,పదుల సంఖ్యలో భారీ జనరేటర్లు,భారీ కేడ్లు,దాదాపుగా మూడున్నర లక్షల మంది కూర్చునే విధంగా భారీ ఏర్పాట్లతో ప్రధాని మోడి బహిరంగ సభాస్థలి ఫ్లడ్‌లైట్ల దీపకాంతులతో మిరుమిట్లు గొల్పుతోంది.సువిశాల ప్రాంగణంతో సభా ప్రాంగణం ఎంతో కను విందు చేస్తోంది.ప్రధాని మోడీతో పాటు ఆయన ముఖ్య కార్యదర్శులు,పీఎంఓ అధికారులు,ఉతర ముఖ్య అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించేందుకు సెంట్రల్ ఏసీతో మరోక భారీ షెడ్‌ను నిర్మించారు. గడిచిన వారం రోజులుగా సభా ప్రాంగణ ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి.సభా ప్రాంగణ నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు బీజేపీ ముఖ్యనేతలు,అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఢిల్లీ నుంచి పీఎంఓ నుంచి ప్రత్యేక అధికారులు, రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులు, ఇంటలిజెన్స్ అధికారులు,డాగ్‌స్క్వాడ్‌లు గస్తీ తిరుగుతున్నాయి. ఆగమేఘాల మీద సభాస్థలి పనులు జరుగుతున్నాయి.ప్రధాని మోడీ ప్రసంగాన్ని ప్రత్యక్షంగా వీక్షించే వీలుగా పెద్ద పెద్ద స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నారు.బహిరంగ సభకు వచ్చే జనాలకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా మంచినీటి వసతి,మరుదుదొడ్లు,మూత్రశాలల ఏర్పాట్లు అత్యాధునీకంగా ఏర్పాటు చేస్తున్నారు.గడిచిన ఐదు రోజులుగా వీఐపీల తాకిడి జోరుగానే ఉంటోంది. బీజేపీ జాతీయ నేతలు డాక్టర్ లక్ష్మణ్,డీకే అరుణ,ఈటెల రాజేందర్,ఎపి జితేందర్‌రెడ్డితో పాటు రాష్ట్ర నాయకులు శాంతికుమార్, డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి,రవీందర్‌రెడ్డి,ఎగ్గని నర్సింహులు, సుదర్శన్‌రెడ్డి .జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారితో పాటు పోలీస్ ఉన్నతాధికారులు,జిల్లా కలెక్టర్ రవికుమార్,జిల్లా ఎస్పీ నర్సింహ,డీఎస్పీ రాములు తదితరులు సభా ఏర్పాట్లు,సభస్థలిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.



బహిరంగ సభకు వచ్చే జనాల అవసరాల కోసం తాత్కాలిక మూత్రశాలలు

## హరిత విప్లవ పితామహునికి ఘన నివాళి

### డా.బిఆర్ అంబేద్కర్ డిగ్రీ కళాశాలలో ఎంఎస్ స్వామినాథన్ సంస్మరణ సభ



స్వామినాథన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కళాశాల అధ్యాపక బృందం

**మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబరు29 ప్రభాతవార్త:** భారతదేశంలో వరి,గోధుమల దిగుబడి పెంచడానికి కారణమైన ప్రముఖ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌కు డా.బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపక బృందం ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డా.అప్పియా చిన్నమ్మ అధ్యక్షతన సంస్మరణ సభ ఏర్పాటు చేశారు. సమావేశంలో ప్రిన్సిపాల్ ఎమ్మెస్ స్వామినాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశానికి స్వామినాథన్ చేసిన సేవలను కొనియాడారు.తెలంగాణ బొటానికల్ గార్డెన్ సమన్వయకర్త సదాశివయ్య స్వామినాథన్ చేసిన కృషి వలన ఈరోజు ఆహారం కొరత తీర్చబడిందని తెలిపారు. సమావేశంలో వైస్ ప్రిన్సిపల్ బి. రవింద్రరావు, వృక్షశాస్త్ర విభాగాధిపతి పి.శ్రీనివాసులు, ఆర్థికశాస్త్ర విభాగాధిపతి నాగరాజు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



సింగిల్ విండో కార్యాలయంలో ఎంఎస్ స్వామినాథన్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

**ఉప్పునుంతల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త హరిత విప్లవ పితామహుడు ఎమ్మెస్ స్వామినాథ్‌ను శుక్రవారం స్థానిక వ్యవసాయ పరపతి సంఘంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిసిసిబి డైరెక్టర్, సింగిల్‌విండో చైర్మన్ సత్తు భూపాల్‌రావు మాట్లాడుతూ ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త హరిత విప్లమ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ అత్యధిక దిగుబడులను ఇచ్చే ఎన్నో రకాల గోధుమలు, వరి తదితర విత్తనాలను కనుగొని ప్రపంచానికి పరిచయం చేసిన మహాను భావుడని, దీంతో దేశానికి కావలసిన ఆహార నిల్వల కంటే ఎన్నో రెట్లు అధికదిగుబడులను పొందుతున్నామన్నారు. ఆయన చేసిన కృషి వల్లనే దిగుబడి వచ్చే పంటలను సాగు చేసుకుంటు న్నామని పేర్కొంటూ ఆయన ఆత్మశాంతికి చేకూరాలని, రైతులకు చేసిన మేలును స్మరిస్తూ ఘనంగానివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్, సంఘ అధ్యక్షులు సత్తు భూపాల్‌రావు, ఉపాధ్యక్షులు గంట కురుమయ్య, మాజీ సింగిల్ విండోఛైర్మన్ మద్దునరెందర్‌రెడ్డి,డైరెక్టర్లు సూరం నారాయణరెడ్డి, ఆలూరు శ్రీను, మాచర్ల సాయిబాబు, కృష్ణయ్య, కడారి వెంకటయ్య, సంఘ సీఈఓ కొత్త రవింద్రరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల డిమాండ్లను పరిష్కరించాలి



ఆశా వర్కర్ల సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

**ఉండవెల్లి,సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** శుక్రవారం మండల కేంద్రంలో ఆశా వర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మెకు సిఐటియు తెలంగాణ పబ్లిక్, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్టు జిల్లా అధికారులు ఎం. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సెప్టెంబర్ నెల 25వ తేదీ నుండి నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు. వారు చాలీచాలని వేతనాలు పని చేస్తున్నారు. ప్రతినిత్యం అధిక ధరలు పెరుగుతుండడం వలన వారి కుటుంబాలు గడవక రోడ్డున పడే పరిస్థి తులు రావడం వలన ప్రభుత్వం పెరిగే ధరలకు అనుగుణంగా ఫిక్స్‌డ్ వేతనం అమలు చేయకపోవడంతో దిక్కులేని పరిస్థితుల్లో సమ్మె చేస్తున్నారు. కావున వారిని ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఫిక్స్‌డ్ వేతనం 18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సుధాకర్,మద్దిలేటి, ఆశావర్కర్లు రాజమ్మ, అమ్ములమ్మ, బీసమ్మ, అనంతమ్మ, రేణుక, లలిత, పుష్పావతి, జ్యోతి,పద్మావతి, మదనమ్మ, వరలక్ష్మి, భాగ్యమ్మ, వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

## ఇంటి స్థలం రోడ్డు కబ్జాపై ఎస్పీకి ఫిర్యాదు



లెట్రిన్ గుంతలు తవ్విన దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 29 ప్రభాత వార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా తెల్కపల్లి మండలం కార్వంగ గ్రామంలో తన ఇంటి స్థలంతో పాటు ప్రభుత్వ రోడ్డును కూడా ఆక్రమించుకొని ఇంటి నిర్మాణం చేస్తున్న వారిపై శుక్రవారం నిజామొద్దిన్ అనే వ్యక్తి ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించి వివరాల మేరకు... గ్రామంలో నిజామొద్దిన్ కుటుంబానికి తాతల నాటి నుంచి ఇల్లు ఉంది. టైలరింగ్ పని నిమిత్తం వారు ఊరిని వదిలి హైదరాబాద్‌కు వెళ్లగా అదే గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ రఘుగౌడ్, షేక్ మహమూద్‌లు ఒకరు గోడ నిర్మించి రోడ్డును తన స్థలా న్ని ఆక్రమించారని, రఘు గౌడ్ తన స్థలంలో లెట్రిన్ సంపులను నిర్మిస్తు న్నారని, ఇందు కోసం గుంతలు తీశారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. తన ఇంటికి వెళ్లడానికి దారి లేకుండా అన్ని దారులు మూసి వేసి ఆక్రమణకు పాల్పడుతున్న ఇరువురిపై గ్రామ పెద్దల దృష్టికి తీసుకెళ్లిన ఒకరు కానిస్టేబుల్, మరొకరు రాజకీయ పలుకబడి కలిగిన వారు కావడంతో వారికే వంత పాడుతున్నారని నిరుపేద అయిన నిజామొద్దిన్ ఆవేదన వ్యక్తం చేశారు. మా ఇంటి స్థలాన్ని ఎందుకు ఆక్రమిస్తున్నారని అడిగినం దుకు అందురాలైన తన తల్లిపై దౌర్జన్యం చేశారని వారు ఆరోపించారు. ఆమె తీవ్ర అస్వస్థతకు గురైందని ఎస్పీకి తెలిపారు. మా భూమిని కబ్జా చేస్తూ మా పైన కేసులు పెడుతామని బెదిరిస్తున్నారని ఆయన వాపో యారు. ఆక్రమంగా తన స్థలంతో పాటు ప్రభుత్వ రోడ్డును సైతం ఆక్రమి స్తున్న ఇరువురిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తన ఇంటికి దారిని వదిలే విదంగా చర్యలు తీసుకోవాలని ఎస్పీ కోరినట్లు బాధితుడు నిజామొద్దిన్ తెలిపారు. తాము చేసిన ఫిర్యాదు మేరకు సీఐకి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించినట్లు ఆయన తెలిపారు. నిరుపేదఅయిన తనకున్యాయంచేయాలని నిజామద్దిన్ వేడుకుంటున్నారు.

## మద్దిగట్ల చెరువులో చేప పిల్లల్ని వదిలిన ఎంపిపి

**భూత్పూర్,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం మద్దిగట్ల చెర్వులో శుక్రవారం భూత్పూర్ మండల పరిషత్ అధ్యక్షుడు కదిరే శేఖర్ రెడ్డి రాష్ట్ర మత్స్యశాఖ నుంచి మంజూరైన దాదాపుగా 75వేల చేప పిల్లల్ని వదిలారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాంరెడ్డి, సత్తూర్ నారాయణగౌడ్,తూము శ్రీనివాస్‌రెడ్డి నర్సింహ్మారెడ్డి,పిట్లల శేఖర్, భాస్కర్‌రెడ్డి, ఓంకార్‌రెడ్డి,కంబు రాములు,కిల్లే వెంకటయ్య,అంజనేయులు,కర్రె కృష్ణయ్య,కురుమయ్య,చాకలి మాసన్న,లక్ష్మయ్య,మదన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని మోడీ సభకు ట్రాఫిక్ ఆంక్షలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్29, ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం అమిస్తాపూర్‌లో అక్టోబర్1న జరగనున్న ప్రధాని నరేంద్ర మోడీ సభకు సంబంధించిన ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. సెక్యూరిటీ ట్రాఫిక్ సంబంధిత ఇబ్బందులు దృష్ట్యా ప్రజలు సహకరించాలని కోరారు.

- మహబూబ్‌నగర్ ఉంచి భూత్పూర్ వెళ్లే భారీ వాహనాలకు అనుమతి లేదు. సభకు వచ్చే వాహనాలకు మాత్రం సాక్షి గణేశ్ ఆలయం వద్ద పార్కింగ్ చేయాలి.
- హైదరాబాద్,జడ్చర్ల వైపు నుంచి వచ్చే వాహనాలు భూత్పూర్ ఫ్లైఓవర్ ప్రారంభంలోని కేవీఎస్ ఫంక్షన్ హాల్ వద్ద పార్కింగ్ చేయాలి.
- నాగర్‌కర్నూల్ వైపు నుంచి వచ్చే వాహనాలు కర్వెన గేటు వద్ద ఉన్న పార్కింగ్ ప్రదేశంలో వాహనాలు ఆపాలి
- గద్వాల, కర్నూల్ వైపు నుంచి వచ్చే వాహనాలు హైవే మీద గల టాటా మోటార్స్ వెనకాల ఏర్పాటు చేసిన పార్కింగ్‌లో వాహనాలు నిలపాలి
- మహబూబ్‌నగర్ పట్టణం నుంచి వచ్చే వాహనాలు భూత్పూర్ రోడ్డులో అనుమతి లేదు కావునా జడ్చర్ల మీదుగా హైదరాబాద్, కర్నూల్ వైపు వెళ్లాలి.
- రాయిచూరు,తాండురు వెళ్లాల్సిన వాహనాలు జడ్చర్ల ఫ్లైఓవర్ వద్ద దిగి మహబూబ్‌నగర్ బైపాస్ మీదుగా వెళ్లాలి. ఈమేరకు ఆయారూట్లలో వచ్చే వాహనదారులు సహకరించాలని ఎస్పీ నరసింహ కోరారు.

డ్రోన్లు నిషేధం..

ప్రధాని మోడీ సభ పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్ల దృష్ట్యా శుక్రవారం నుంచి జిల్లా వ్యాప్తంగా ఆంక్షలు విధించనట్లు ఎస్పీ నరసింహ తెలిపారు. ఎలాంటి డ్రోన్లు, బెలూన్లు ఎగురవేయడం,పటాకులు పేల్చడం చేయరాదన్నారు. ర్యాలీలు, ధర్నాలు రాస్తారోకోలు చేయడం,నిరాహార దీక్షల చేయడం చేయరాదన్నారు. ఎవరైనా ఆంక్షలు ధిక్కరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కావునా ప్రజలందరూ సహకరించాలని కోరార.

## మిషన్ భగీరథ ట్యాంకులను శుభ్రం చేయాలి

**- సీజనల్ వ్యాధుల నుంచి ప్రజాలను కాపాడాలి**

**- జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి**



**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్29, ప్రభాతవార్త :** ప్రజలు సీజనల్ వ్యాధులు బారిన పడకుండా మిషన్ భగీరథ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జెడ్పీ కార్యాలయంలో నిర్వహించిన రెండో స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. వర్షాలు పడితే వెంటనే దోమలు నీళ్ల కలుషితం అయ్యే ప్రమాదం ఉంటుందని సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయం ఎదుట ఆర్టీసీ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆమె కోరారు. సమావేశంలో అంగన్‌వాడీ భవనాల నిర్మాణం, వాటర్ షెడ్ నిర్మాణం తదితర అంశాలపై సమీక్షించారు. సమావేశానికి సంబంధిత అధికారులు హాజరయ్యారు.

## పేదల పాలిట ఆపన్న హస్తం సీఎం ఆర్ఎఫ్ పథకం

**పానగల్,సెప్టెంబర్ 29 ,ప్రభాతవార్త:** నిరు పేదలు మధ్యతరగతి వారి పాలిట అభసహస్తంగా సీఎం పథకం మారిందని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్దన్ రెడ్డి మాతృమూర్తి బీరం పిచ్చమ్మ అన్నారు.మండల కేంద్రానికి చెందిన బి.రాజశేఖర్ భార్య సరోజ గత కొన్ని రోజులుగా అనార్యోగంతో బాధపడుతు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు, మెరుగైన వైద్యం చేయించుకోవడం కోసం తమ పరిస్థితిని ఎమ్మెల్యే బీరం హర్షవర్దన్ రెడ్డి కి వివరించగాస్పందించిన ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో సిఎమ్ ఆర్ఎఫ్ పథకం కింత 2,50,000 రూపాయల ఎల్వోసిని మంజూరు చేయిం చగా శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు 2,50,000 రూపాయల ఎల్వోసిని ఎమ్మెల్యే మాతృమూర్తి బీరం బిచ్చమ్మ మండల పార్టీ అధ్యక్షుడు రాము యాదవ్ తో కలిసి అందజేశారు రూ.2,50,000 ల ఎల్వోసిని మంజూరు చేసిన సిఎం.కేసీఆర్ కు అధ్యక్షులు రాము యాదవ్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

**● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి కృష్ణ**



**వనపర్తి ప్రతినిధి,సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** పాలమూరు జిల్లాలో జరిగే ప్రధానమంత్రి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి కృష్ణ పిలుపునిచ్చారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి కృష్ణ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ఆకాంక్షిస్తూ గడచిన 9 ఏళ్లలో తొమ్మిది లక్షల కోట్లు మంజూరు చేయడం జరిగిందని,రాష్ట్ర అభివృద్ధిలో కీలక భూమిక పోషించే జాతీయ రహదారుల నిర్మాణానికి భారీగా నిధులు కేటాయిస్తూ ఐఐటి,ఐఐఎం,ఎయిమ్స్ మెడికల్ కాలేజీల మంజూరుతో తెలంగాణ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అక్టోబర్1ఆదివారం రోజు అమ్మిస్తాపూర్ పాలమూరులో భారీ బహిరంగ సభను విజయవంతం చేయవలసిందిగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి,రామన్న గారి వెంటకేశ్వరరెడ్డి,జిల్లా అధికారప్రతినిధి,మీడియా ఇన్చార్జి పెద్దిరాజు,వనపర్తి పట్టణ అధ్యక్షులు బచురాము,జిల్లా కార్యవర్గ సభ్యులు సంద వెంకటేష్,బాలరాజు,రామకృష్ణ మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు,చిన్న నరసింహ ఉపాధ్యాక్షులు శ్రీనివాస్ గౌడ్ రాజేందర్ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు సుదర్శన్ బూత్ కమిటీ అధ్యక్షులు ప్రదీప్ కుమార్ మల్లేష్ మధుసూదన్ రెడ్డి కురుమూర్తి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవిమాత పల్లకిసేవ

**దేవరకద్ర,సెప్టెంబరు29 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్బంగా ఈ పూజలు నిర్వహించారు.అలాగే అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తులు హరినామశ్చ రణల మద్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారి సన్నిధిలో అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చ నలు తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా వాసవిమాత అమ్మ వారు భక్తులకు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.దేవస్థానంలో శ్రీచక్రాలతో అమ్మవారికి కుంకు మార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్రనామ పారా యణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. పంచామతాలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజ నిర్వహించారు.మహామంగళహారతి,ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టి,మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణీ, జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్యలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీవి స్కీములు.. కాంగ్రెస్ వి స్కాములు

**కాంగ్రెస్ అంటే కన్నీళ్లు.. బీఆర్ఎస్ అంటే సాగునీళ్లు**

**తెలంగాణ అంటే మోడీకి ఎందుకు ఇంత కక్ష**

**సిరిసిల్ల,సిద్దిపేట మాదిరిగా వనపర్తి అభివృద్ధి చెందాలంటే లక్ష మెజారిటీతో నిరంజన్ రెడ్డి మళ్లి గెలిపించాలి**

**వనపర్తి భారీ బహిరంగ సభలో ఐటీ శాఖ మంత్రి తారక రామారావు**

**సిరిసిల్ల,సిద్దిపేటతో పోటీపడి వనపర్తిని అభివృద్ధి చేస్తాను : మంత్రి నిరంజన్ రెడ్డి**

**పాల్గొన్న ఎంపీ,రాములు,ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, అబ్రహం.. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామ్‌రెడ్డి**

**సభకు భారీగా హాజరైన వనపర్తి ప్రజానీకం**



వనపర్తిలో జరిగిన భారీ బహిరంగ సభలో మాట్లాడుతున్న ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు

**వనపర్తి ప్రతినిధి,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీవి స్కీములు..కాంగ్రెస్ వి స్కాములు,కాంగ్రెస్ అంటే కన్నీళ్లు..బీఆర్ఎస్ అంటే సాగునీళ్లు అని,కాంగ్రెస్‌ను నమ్ముకుంటే 24 గంటల కరంటు పోయి..3 గంటల కరంటు రావడం ఖాయమని రాష్ట్ర ఐటీ,మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు.శుక్రవారం వనపర్తి జిల్లా పర్యటనలో పాల్గొని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డితో కలిసి 669.67 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు,శంఖుస్థాపనలు చేశారు.అనంతరం వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి.కేటీఆర్ మాట్లాడుతూ గత ప్రభు త్వాలు 65 సంవత్సరాల్లో చేశామని,ఒకప్పుడు పాలమూరు జిల్లా అంటే కరువు,వలసల జిల్లా అని,బతుకుదెరువు కోసం పొట్ట చేత పట్టుకొని బొంబాయిలో అవస్థలు పడుతుంటే అప్పటి ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోలేదని అన్నారు.రెండు నదులు తుంగభద్ర,కృష్ణ నదులు పాలమూరు జిల్లా నుండి బిరబిరా పారుతుంటే ఒక్క ఎకరానిరి సాగు నీరు ఇవ్వకుండా రామలసీమ.ఆంధ్రకు తరలించుకు పోయారని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఒక్క పాలమూరు జిల్లాలో నే 1.25 లక్షల ఎకరాలకు నది జలాలు సాగునీరు గా పారుతుంద న్నారు. వనపర్తి జిల్లాలో మెడికల్, నర్సింగ్,ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పడ్డాయని,విద్యా వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు.జిల్లాలో మాత శిశు సంరక్షణ కేంద్రం, 3250 డబుల్ బెడ్రూం ఇళ్లు 10300 మందికి కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,మంజూరు అయ్యాయని తెలిపారు.రైతు భీమా కింద 1405 మందికి 70 కోట్ల రూపాయలు రైతుల నామిని ల అకౌంట్ లో జమ జేయడం జరిగిందన్నారు.ఉమ్మడి పాలమూరులో కాంగ్రెస్ అంటే మైగ్రేషన్..బీఆర్ఎస్ అంటే ఇరిగేషన్ అని,కాంగ్రెస్ పార్టీవీ వారంటీ లేని హామీలు విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ఐసీయూలో ఉన్నదని,కాంగ్రెస్‌ను నమ్ముకుంటే 24 గంటల కరంటు పోయి..3 గంటల కరంటు రావడం ఖాయమని మండిపడ్డారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నల్లా నీళ్లు బందయి అయి నీళ్ల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి వస్తోందన్నారు.తెలంగాణ అంటే మోడికి ఎందుకు కక్ష్యని,పాలమూరుకు వస్తున్న మోడీ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయహోదా ఇవ్వాలని అన్నారు.కృష్ణా నీటిలో తెలంగాణ అంటే మెడికి ఎందుకు కక్ష్యని,పాలమూరుకు వస్తున్న మోడీ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతులకు జాతీయ హోదా,ఇవ్వాలని అన్నారు.గతంలో జిల్లా నుండి 14 లక్షల మంది వలసపోతుంటేప ముఖ్యమంత్రి పట్టించుకోలేదని,తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాగునీరు,విద్యా,వైద్యం అందిం చిన ఘనత కేసీఆర్కే దక్కిందన్నారు.నది పక్కన నేలలున్నా ఏ ప్రభుత్వం కూడా నీళ్లివ్వలేదని,నేడు టిఆర్ఎస్ హయంలో బీడు పొలాలు పచ్చని పైర్లతో కళకళలాడుతున్నాయని అన్నారు.ఆర్డీఎస్ తూములు పగులగొట్టి నీళ్లు తీసుకుపోతున్నా పట్టించుకొని దద్దమ్మలు,పోతిరెడ్డి పాడు గురించి వ్యాసం రాసిన చిన్నా రెడ్డి నిరంజన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.అక్రమంగా నీళ్లు తీసుకుపోతుంటే హారతులిచ్చి పంపించింది దగుల్బాజీ కాంగ్రెస్ నేతలు కాదా అని ప్రశ్నించారు.నాడు మనిషి చనిపోతే స్నానాలు చేయడానికి నీళ్లు లేని పరిస్థితి,నేడు మిషన్ భగీరథతో ఇంటింటికి తాగునీటి అందుతుందన్నారు.రైతులను అదుకుని రైతుబంధుతో అండగా నిలిచింది కేసీఆరే ప్రభుత్వమేనని,ఆడపిల్లల పెళ్లికి రూ.లక్ష 116 ఇస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిదని అన్నారు.రైతుభీమా పథకం కింద వనపర్తి జిల్లాలో 1400 మంది రైతులకు రూ.5 లక్షల సాయం అందించారని,లక్ష 25 వేల ఎకరాలకు వనపర్తికి నిళ్లోచ్చాయంటే అది నిరంజన్ రెడ్డి ఘనత,కేసీఆర్ ఆశీస్సుల గురించి మాట్లాడడం హంతకులు సానుభూతి చెప్పినట్లుందని,వస్తదో రాదో తెలియని తెలంగాణ కోసం కొట్లాడిన చరిత్ర మాది అని కొనియాడారు.మంత్రి పదవి ఆశించి నిరంజన్ రెడ్డి ఉద్యమం చేయలేదని ,డిగ్రి కళాశాల కోసం ధర్నాలు చేసిన స్థితి నుండి వనపర్తికి మెడికల్,ఇంజనీరింగ్ కళాశాలలు వచ్చాయని గర్వంగా గల్లా ఎగరేసి చెప్పొచ్చన్నారు. ఏళ్లలో చేయాని పనిని ఐదేళ్లలో చేసి చూయించారని నిరంజన్ రెడ్డి కేసీఆర్ కుడిభుజంగా తెలంగణ జెండా ఎత్తి గ్రామగ్రామాన తెలంగాణ ఉద్యమాన్ని రగితించారని గుర్తు చేశారు.తెలంగాణ పునర్నిర్మాణంలో పాలమూరు అభివృద్ధికి నిరంజన్ రెడ్డి నిరంతరం కృషిచేస్తున్నారని,సిరిసిల్ల,సిద్దిపేట మాదిరిగా వనపర్తి అభివృద్ధి చెందాలంటే లక్ష మెజారిటీతో నిరంజన్ రెడ్డి మళ్లీ గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.



**సిరిసిల్ల,సిద్దిపేటతో పోటిపడి వనపర్తిని అభివృద్ధి చేస్తాను : మంత్రి నిరంజన్ రెడ్డి**



ఈ సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లా ముందే దసరా పండుగ వచ్చేసినట్లు పండగ వాతావరణం కనిపిస్తుందని,అభివృద్ధిలో వనపర్తి జిల్లాను సిరిసిల్ల సిద్ది పేటలో తో పోటీ పడతానని మంత్రి చెప్పారు ఈ రోజు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి వనపర్తి జిల్లాలో రూ.22 కోట్ల నిధులు ఐటీ టవర్ నిర్మాణానికి మంజూరు చేస్తుఉత్తర్వు కాపీని నా చేతికి అందించడం జరిగింది అన్నారు.అందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.రాష్ట్రం వచ్చే దాకా వనపర్తి జిల్లాలో ఒక ఎకరాకు కృష్ణమ్మ సాగునీరు పారలేదని తెలంగాణ వచ్చాక తన కృషితో జిల్లాలో 70 వేక ఎకరాలకు నేడు సాగునీరు అందుతుందన్నారుజిల్లాలో కేవలం కాసిం నగర్‌కు మాత్రమే సాగునీరు అందడం లేదని రాబోయే రోజుల్లో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పూర్తి అయ్యాక వనపర్తి జిల్లాలోని కృష్ణమ్మ నీళ్లు అందని ఒక్క గ్రామము లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు.జిల్లాలో వివిధ కళాశాలలో మెడికల్ ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ నర్సింగ్ లాంటి కళాశాలలో జిల్లాలు నెలకొల్పడం జరిగిందన్నారు.రాబేయే రోజుల్లో వనపర్తికి వ్యవసాయ అధారిత పరిశ్రమలు మరిన్ని తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ స్వాగతో పన్యాసం ఇస్తూ వనపర్తి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నందుకు జిల్లా కలెక్టర్ గ ధన్యవాదాలు తెలిపారు.ఈ రోజు వనపర్తి జిల్లాలో 666.67 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు,శంఖుస్థాపన లు మంత్రుల చేతుల మీదుగా జరిగాయని తెలిపారు.జిల్లాకు ఐ.టి.హబ్ మంజూరు చసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.రానున్న రోజుల్లో జిల్లా అభివృద్ధికి మరిత సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లముంట్ సభ్యులు పోతుగంటి రాములు,మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యులు మన్నె శ్రీనివాస్ రెడ్డి,దేవరకద్ర శాసన సభ్యులు ఆలా వెంకటేశ్వర్ రెడ్డి,అలంపూర్ శాసన సభ్యులు అబ్రహం,జడ్పీచైర్మన్ ఆర్.లోక్నాథ్ రెడ్డి అదనపు కలెక్టర్ యస్.తిరుపతి రావు,జడ్పి వైస్ చైర్మన్ వామన్ గౌడ్ మాజీ ఎంపీ మంద జగన్నాథం,గద్వాల డి.సి.సి.బి డైరెక్టర్ గట్టు తిమ్మప్ప ,మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్,గిడ్డంగుల శాఖ చైర్మన్ రజిని,గిరిజన కార్పొరేషన్ చైర్మన్ వాల్యా నాయక్,ఎంపిపిలు జడ్పీటీసీ లు జిల్లా అధికారులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాయచూరులో ఇవ్వలేనోడు ఇక్కడ ఎట్లా ఇస్తాడు?

- **24 గంటల కరెంటు కాదు 25 గంటల కరెంటు ఇస్తామని అంటరు!**
- **ఫ్రీ కరెంటు వద్దు మీటర్ పెడదామంటున్నారు**
- **గత 70 ఏళ్లుగా రైతులు చనిపోతే కనీసం ఒక్క రూపాయి అయినా సాయంగా ఇచ్చారా...?**
- **దసరా కానుకగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్**
- **హన్వాడ మండలంలో సుడిగాలి పర్యటన చేసిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్**





**మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** మన పక్కనే ఉన్న కర్ణాటకలోని రాయచూరులో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇవ్వలేనోడు ఇక్కడ ఎట్లా ఇస్తాడని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ ప్రశ్నించారు. కర్ణాటకలో ఇవ్వకుండా తెలంగాణలో ఇస్తామంటే అక్కడి ప్రజలు కాంగ్రెస్ వాళ్లను ఊరిలే వదిలిపెడతారా అన్నారు. వివిధ డిక్లరేషన్ల పేరిట కాంగ్రెస్ నాయకులు, యువతను రెచ్చగొడుతూ బిజెపి నాయకులు ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని ఆయన తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలంలో ఉదయం నుంచి రాత్రి వరకు మంత్రి సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని ఎల్లంబావి తండా, షేక్‌పల్లి, కిష్టంపల్లి, గొండ్యాల, కిష్టంపల్లిగేట్, ఎర్రగట్టు తండా, మాదారం, యారోనిపల్లి గ్రామాలలో ఒక్కరోజే రూ. 27.52 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. గత 70 ఏళ్లుగా అనేక మంది అన్నదాతలు మృత్యువాత పడితే కనీసం ఒక్క రూపాయి కూడా సాయం అందించలేదని, వ్యవసా యాన్ని ఏ మాత్రం పట్టించుకోలేదని అన్నారు. తెలంగాణలో రైతుభీమా ద్వారా గుంట భూమి ఉన్న రైత చనిపోయినా కుటుంబానికి రూ. 5 లక్షల పరిహారం అందిస్తున్నామన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత వ్యవసాయం లాభసాటి అయిందన్నారు. రైతుబంధు,రైతుభీమా,24 గంటలఉచిత విద్యుత్ అందించామన్నారు. కాంగ్రెస్ నాయకుడు మాత్రం రైతులకు 24 గంటల కరెంటు దండగ అని అంటున్నాడని తెలిపారు. కొందరు ప్రతిపక్ష నేతలు తెలంగాణ ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తే తాము 25 గంటల ఉచిత విద్యుత్ ఇస్తే తాము 25 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని అంటున్నారని వారి హామీలు అమలు కానివని ఎద్దేవా చేశారు. బిజెపి నాయకులు ఫ్రీ కరెంటు వద్దు మీటర్ పెడదామంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటకలో, బిజెపి అధికారంలో ఉన్న మహరాష్ట్రలో తెలంగాణలో అమల్లో ఉన్నరైతుబంధు, రైతుభీమా, వ్యవసా యానికి 24 గంటల ఉచిత కరెంటు వంటి పథకం ఒక్కటైనా అమలవుతుందా అని ప్రశ్నించారు. గతంలో తాగు నీటికోసం ఒక బోర్‌వేసి అందుకు ఓ శిలాఫలకం ఏర్పాటు చేయడం చూసి తనకు ఆశ్చర్యం వేసిందని, ఒకబోరు కోసం కూడా శిలాఫలకం వేసేలా గత పాలన సాగిందని మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ ఎద్దేవా చేశారు. గతంలో ప్రతి చిన్న పనికి తండావాసులు గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్లాల్సిన దుస్థితి ఉండేదని నేడు దర్జాగా వారి తండాను గ్రామ పంచాయతీ చేసుకుని అన్ని పనులు స్థానికంగానే అయ్యేలా చేశామన్నారు. ముంబై, పూణె వలసలు వెళ్లాల్సిన దుస్థితి లేకుండా అందరు స్థానికంగానే జీవించేలా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సన్నబియ్యంతో మధ్యా హ్న బోజనం పెడుతున్న తమప్రభుత్వం దసరా కానుకగా విద్యార్థులకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ ప్రారంబిస్తున్నామని మంత్రి తెలిపారు. అప్పటికి, ఇప్పటికి అభివృద్ధి, సంక్షేమంలో తేడాను గమనించాలని మన బతుకులు బాగు పడాలంటే మళ్లీ సీఎం కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎంపిపి బాలరాజు, జడ్పీటిసి విజయ^నిర్మల రమణారెడ్డి, ఎంపిడిఓ ధనుంజయ, తహసిల్దార్ కిష్టానాయక్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్ గౌడ్, ముడా డైరెక్టర్ కొండా బాలయ్య, రైతుబంధు సమితి డైరెక్టర్ కొండా లక్ష్మయ్య, సింగిల్ విండో ఛైర్మన్ వెంకటయ్య, వైస్ ఛైర్మన్ కృష్ణయ్యగౌడ్, వైస్ ఎంపిపి లక్ష్మిమోహన్ నాయక్, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు అన్వర్, మండల కో ఆప్షన్ సభ్యుడు మన్నన్, మాజీ ఎంపిపి, ఎంపిటిసి శేఖరాచారి, మాజీజడ్పీటిసినరెందర్,జంబులయ్య,సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## విషాదంలో విషాదం..

- **తండ్రి అంత్యక్రియలు చేసి వస్తూ కొడుకు మృతి**
- **భూత్పూర్ హైవేపై రోడ్డు ప్రమాదం**
- **ప్రమాదానికి కారణమైన డీసీఎం డ్రైవర్‌ను చితకబాదిన కుటుంబీకులు**



అనారోగ్యంతో మృతిచెందిన కోట్ల బాలయ్య మృతదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్



రోడ్డు దాటుతుండగా డీసీఎం ఢీకొట్టగా మృతి చెందిన కోట్ల రాజు(ఫైల్)

**భూత్పూర్,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త:** ఆనారోగ్యం కారణంగా తండ్రి చనిపోగా, తండ్రి అంతిమక్రియలు ముగించుకుని ఇంటికి తిరిగివస్తుండగా కొడుకు రోడ్డు దాటుతుండగా డీసీఎం కొట్టి కొడుకు అక్కడి కక్కడీ మృతి చెందగా, కోపో ద్రేకులైన గ్రామస్తులు, మృతుల కుటుబీ కులు, బంధువులు డీసీఎం డ్రైవర్‌ను చితకబాదడంతో పాటుగా బండరాయితో తలపై మోది తల పగులగొట్టిన విషాదకర సంఘటన శుక్రవారం సాయంత్రం భూత్పూర్ పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారి-44పై చోటుచేసుకుంది. వివరా ల్లోకి వెళితే భూత్పూర్ పట్టణానికి చెందిన కోట్ల బాలయ్య(70)గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి చనిపోయాడు.కాగా మరుసటి రోజు మధ్యాహ్నం అంటే శుక్రవారం తన తండ్రి అంతక్రియలను జాతీయ రహదారికి దగ్గరలో ఉన్న వ్యవసాయ పొలం వద్ద అంత్యక్రియలు నిర్వహించిన అనంతరం ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో పట్టణానికి చేరువలో ఉన్న ఊరచెర్వు టాంక్‌బండ్ వద్ద మృతుడైన బాలయ్య కుమారుడు కోట్ల రాజు(28) రోడ్డు దాటుతుండగా జాతీయ రహదారి -44పై కర్నూల్ నుంచి హైదరాబాద్ వైపు వేగంగా వెళ్తున్న టీసీఎం రాజును ఢీకొట్టగా రాజు అక్కడిక్కడే మృతిచెందగా మృతదేహాన్ని డీసీఎం కొంత దూరం ఊడ్చుకు వెళ్లింది. కోపోద్రేక్తులైన మృతుల బంధువులు,కుటుంబీకులు,గ్రామస్తులు డీసీఎం డ్రైవర్‌ను పట్టుకుని కాళ్లు,చేతులు విరిచి పక్కనే ఉన్న పెద్ద బండరాయితో డీసీఎం డ్రైవర్ తలపె_గట్టిగా బాదడంతో డ్రైవర్ తీవ్రగాయాలతో ఆపస్మారక స్థితికి చేరుకోగా కొన ఊపిరితో ఉన్న డీసీఎం డ్రైవర్‌ను జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించారు.కాగా ఆసుపత్రిలో డీసీఎం డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆసుపత్రి వర్గాలు చెబుతున్నాయి.భూత్పూర్ పోలీస్ సీఐ రామకృష్ణ పర్యవేక్షణలో ఎస్సై శ్రీనివాసులు ఆధ్వర్యంలో భూత్పూర్ పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

## మోడీ సభను విజయవంతం చేయాలి

**- బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మాజీ మంత్రి డీకే అరుణ**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్29, ప్రభాతవార్త :** అక్టోబర్ 1న జరిగే ప్రధానమంత్రి నరేంద్రమోడీ సభను విజయవంతం చేయాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మాజీ మంత్రి డీకే అరుణ పిలుపునిచ్చారు. శుక్రవారం భూత్పూర్ మండలం అమిస్తాపూర్ వద్ద బహిరంగ సభ ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. సభాస్థలం, పార్కింగ్ స్థలాలు, వివిధ అంశాలపై ఆరా తీశారు, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లను సంబంధించి పోలీస్ అధికారులతో చర్చించారు. ఆమె వెంట ఖైరాతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

### పార్టీని భుజాలపై మోస్తున్న కార్యకర్తల అభిప్రాయం మేరకే

# ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలి

**-ఖచ్చితంగా కల్వకుర్తిలో 2023లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేస్తాం -కాంగ్రెస్ పార్టీలోకి ఎవ్వరు వచ్చిన స్వాగతిస్తాం**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**కల్వకుర్తి, సెప్టెంబర్29 ప్రభాతవార్త:** గత నాలుగు సంవత్సరాలుగా కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీని భుజాలపై మోస్తున్న కార్యకర్తల అభిప్రాయం మేరకే ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిష్టానాన్ని కోరారు. కల్వకుర్తి పట్టణంలో ప్రభుత్వ అతిథి గృహంలో కల్వకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని సర్వేల్లో కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ గెలువబోతుందనే రిపోర్టు ఉందని, బీఆర్ఎస్, బీజేపీ నాయకుల్లో వణుకు మొదలైందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం కల్వకుర్తి నుంచి 5మంది ధరఖాస్తు చేసుకోవడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎవరికైతే టికెట్ ఇస్తే గెలిచే అవకాశం ఉందో అన్న రిపోర్టు ఆధారంగానే వారికి టికెట్ కేటాయించాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలోకి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎవరు వచ్చిన స్వాగతిస్తామని కానీ వారికి టికెట్లు కేటాయిస్తే ఇన్ని రోజులు పనిచేసినటువంటి కార్యకర్తల భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉందని, కావున అధిష్టానం ఆలోచించి అభిప్రాయాలను సేకరించి టికెట్ కేటయంచాలని కోరారు. సమావేశంలో జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు నిజామొద్దిన్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాపోతు అనిల్‌గౌడ్, కల్వకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజు, నాయకులు అన్వర్ పాష, మాలిక్, సంతోష్, ఆంజనేయులు, రామకృష్ణ, శ్రీరి, సతీష్, రవి, ప్రతాప్‌రెడ్డి, హసన్, శివకృష్ణ, శ్రీకాంత్‌రెడ్డి, కిరణ్, రమేష్‌గౌడ్, రవీందర్, నంధ్యానాయక్, వాల్యానాయక్, బంగారయ్య, నాగార్జునగౌడ్, శ్రీకాంత్‌యాదవ్, భాస్కర్ తదితరులు ఉన్నారు.